క్లుప్తంగా

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్ పేటలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఐసీడీఎస్ మోత్కూరు ప్రాజెక్టు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సీహెచ్ జ్యోతి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో రిజిష్టర్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు మంగమ్మ, మమత తదితరులు పాల్గొన్నారు.

బోరెం జనార్దన్ రెడ్డికి నివాళి

చౌటుప్పల్ : మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామంలో సీపీఎం నాయకుడు బోరెం జనార్దన్ రెడ్డి వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్మారక స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బూర్గు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, చెన్నబోయిన వెంకటేశం, కొండె శ్రీశైలం, బోరెం నర్సిరెడ్డి, సప్పిడి లక్ష్మారెడ్డి, సాలయ్య, రాఘవరెడ్డి, ధర్మేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరిలో పంటకోత ప్రయోగం

మోటకొండూరు : మండల కేంద్రంలోని ఇట్టబోయిన నరసింహ వ్యవసాయ క్షేత్రంలో గురువారం పంట కోత ప్రయోగం చేశారు. పంట కోసే ముందు ఐదు మీటర్ల పొడవు ఐదు మీటర్ల వెడల్పు కొలతలు తీసుకున్నామని అన్నారు. అందులో వచ్చిన ధాన్యం దిగుబడిని లెక్క కట్టామని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మాన్య నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రణాళిక మరియు గణాంక అధికారి సంతోష్, రైతు ఇట్టబోయిన నరిసింహ తదిరుతు పాల్గన్నారు.

బహుమతులు అందజేత

మోత్కూరు: మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో దేశపాక మైసయ్య జ్ఞాపకార్థం నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు గురువారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముక్కెర్ల రమేష్, ప్రశాంత్, వంగూరి శ్రీకాంత్, జిట్ట ప్రసాద్, వర్ధన్, సాయి, అజయ్ పాల్గొన్నారు.

యాదాద్రి కొండపైకి ఆటోలను అనుమతించాలని వినతి



వినతిపత్రం ఇస్తున్న ఆటో కార్మికులు

యాదగిరిగుట్ట: యాదాద్రి కొండపైకి ఆటోలను నడిపేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఆటో కార్మిక సంఘం, యాదాద్రి సమన్వయ కమిటి ఆధ్వర్యంలో ఈఓ గీతారెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు గుండు సాయిలు మాట్లాడుతూ. యాదాద్రి కొండపైకి ఆటోలను అనుమతిస్తే తమ వంతుగా ఒక్కో ఆటోకు రూ.3వేలు నెలకు చెల్లిస్తామన్నారు. దేవస్థానం పెట్టిన నిబంధనలకు కట్టుబడి ఆటోలను నడిపిస్తామన్నారు. కొండపైకి ఆటోలను అనుమతిచ్చి తమను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో యాదాద్రి సమన్వయ కమిటీ, ఆటో కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామ ఇన్‌చార్జ్‌ల నియామకం

ఆత్మకూరు(ఎం): మండలంలోని 23 గ్రామాలకు బీఆర్ఎస్ ఇన్‌చార్జ్‌లను నియమించినట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆత్మకూరు(ఎం)కు బెజ్జంకి భిక్షం, తిమ్మాపురంకు తవిటి వెంకన్న, రాయిపల్లికి యాస రంగారెడ్డి, సర్వేపల్లికి గడ్డం దశరథ గౌడ్, కొరటికల్‌కు గజెల్లి శంకర్, మొరిపిరాలకు నుంచు నాగరాజు, మొదుభావిగూడెంకు గడ్డం సతీష్, సింగారంకు ఏసబోయిన సతీష్, రహీంఖాన్‌పేటకు యాస మహేందర్‌రెడ్డి, పోతిరెడ్డిపల్లికి బండి నరేష్, పల్లెపహాడ్‌కు సోలిపురం రాంరెడ్డి, పల్లెర్లకు ఎర్ర సోమిరెడ్డి, పారుపల్లికి మామిడి శ్రీనువాసరెడ్డి, లింగరాజుపల్లికి మేడి శ్రీనువాస్, రాఘవాపురంకు పుట్ట నర్సిరెడ్డి, కూరెల్లకు దేవరపల్లి ప్రవీన్‌రెడ్డి, టి. రేపాకకు కూరెల్ల మణికుమార్, ఉప్పలపహాడ్‌కు ఏనూతల వంశీ, కపురాయపల్లికి దుంప పరుశరాములు, మోదుగుకుంటకు కొండపల్లి సాంబ, నర్సాపురంకు బెజ్జరబోయిన సత్యనారాయణ, సారగండ్లగూడెంకు లగ్గాని లక్ష్మినారాయణ, పుల్లాయిగూడెంకు ఎలిమినేటి ఎలందర్, కామునిగూడెంకు ఎండి అజిమోద్దీన్, దుప్పెల్లికి పి. శ్యంతన్‌రాజు, కాల్వపల్లికి బద్దం వెంకట్‌రెడ్డి, చిన్నగూడెంకు పంజాల స్వామిని నియమించినట్లు ఆయన తెలిపారు.

గట్టు తేజస్వినిఖిల్‌కు నియామక పత్రం అందజేత

తుర్కపల్లి: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా మండలంలోని మాధాపూర్ గ్రామానికి చెందిన గట్టు తేజస్వినిఖిల్‌ను నియమిస్తూ గురువారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రాజయ్య, సీతనారాయణ, రాజనర్సయ్య, గౌరయ్య, ఆంజనేయులు, మాజీ సర్పంచ్ హరినాయక్, బాలకృష్ణ, జలిగాం కృష్ణ, సీతరాజు, లక్ష్మణ్, శ్రీకాంత్, లక్ష్మన్, భాస్కర్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా బాబు

వలిగొండ : మండలంలోని గొల్లపెల్లి గ్రామంలో బీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడిగా పెరికె బాబు, ఉపాధ్యక్షుడిగా మొగిలిపాక విష్ణు, కార్యదర్శిగా జోగు మురళి, అనిల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగపాక నవీన్,అంబాలా ప్రకాష్,సుక్క శ్రీకాంత్, కృష్ణ ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

భువనగిరి రూరల్ : మండలంలోని సూరేపల్లి గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం డీఆర్డీఓ నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ధాన్యంలో తాలు, తేమ లేకుండా తీసకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం సునీల్ రెడ్డి, సీసీ నర్సింగ్ రావు, మాజీ సర్పంచ్ అండాలు, సంఘ పాలెం అధ్యక్షురాలు లక్ష్మమ్మ, వీఓఏ మంజుల తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని పలువురు అధికారులు అన్నారు. మండలంలోని వెల్లంకి, కక్కిరేణి, లక్ష్మాపురం, మునిపంపుల గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ప్రారంభించారు. ఆరబెట్టి తాలులేకుండా చేసిన ధాన్యంను మార్కెట్‌కు తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం రాంప్రసాద్, సీసీలు నర్సింహ, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని బ్రహ్మణపల్లి, లక్ష్మీదేవిగూడెం, పెద్ద పలుగుతండా, జంపల్లి, రామునిగుండ్లతండా, ఎర్రబెల్లితండా, అన్నంపట్ల గ్రామాల్లోని ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో వెలుగు జిల్లా ప్రాజెక్టు మేనేజర్, సునీల్‌రెడ్డి, ఏపీయం శ్రీనివాస్, సీసీలు శ్రీలత, మల్లేశ్, నర్మద తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ చంద్రమౌళి అన్నారు. గురువారం మండలంలోని అడ్డగూడూరు, డి.రేపాక, కోటమర్తి, ధర్మారం ,చౌల్ల



రామన్నపేట : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

రామారం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. నిబంధనలకు అనుగణంగా మార్కెట్‌కు ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందలన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటేశ్వర్లు, ఏపీఓ రవీందర్, యాదయ్య, ప్రసాద్, ఎంఎస్ అధ్యక్షురాలు కల్పన ,అఫిజా, వీరలక్ష్మి, జ్యోతి, సుజాత, కృష్ణ ఏఈఓ శ్వేత పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని ఆత్మకూరు(ఎం), మొరిపిరాల, సర్వేపల్లి గ్రామాల్లో ఏకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ ఆడెపు అండాలు, ఎంపీడీఓ ఎండీ నిరంజన్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాకు రూ. 2203లు, బీ గ్రేడ్ ధాన్యానికి రూ.2183ల మద్దతు ధర ప్రభుత్వం అందిస్తుందన్నారు. రైతులు దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో ఏఓ ఎన్. శిల్ప, ఏపీఓ పక్కీరయ్య, సీసీలు వెంకన్న, భాస్కర్,



గుండాల : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం అంజయ్య



భువనగిరి రూరల్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాగిరెడ్డి

ఏఈఓ మానస పాల్గొన్నారు.

గుండాల: రైతులు పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని ఏపీఎం అంజయ్య కోరారు. గురువారం మండలంలోని కొమ్మాయిపల్లి, నూనెగూడెం, బండకొత్తపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీసీలు భాస్కర్, కొమురయ్య, బాలనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ



బీబీనగర్: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు



అడ్డగూడూరు : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ చంద్రమౌళి

గొంగిడి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలి

యాదగిరిగుట్ట : ఆలేరు ఎమ్మెల్యేగా గొంగిడి సునీతను మూడవసారి భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ కోరారు. గుండాల, ఆత్మకూరు(ఎం), తుర్కపల్లి, బొమ్మలరామారం, రాజాపేట మండలాలకు చెందిన పలువురు గురువారం యాదగిరిగుట్టలో భిక్షమయ్యగౌడ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి చూస్తేంటే నాయకులు టికెట్‌ల కోసం కుక్కలు కొట్లాడినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. కోమటిరెడ్డి బ్రదర్స్ బ్రోకర్స్.. బ్రదర్స్ అని, వారిని ఎవ్వరూ నమ్మరన్నారు. ప్రాణం ఉన్నంత వరకు బీజేపీలోనే కొనసాగుతానన్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఇప్పుడు ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లోకి వెళ్తుండడం శోచనీయమన్నారు. తనకు ఎంపీ లేదా ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తామని సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు కరువు తాండవించిన ఆలేరు గడ్డ.. నేడు గోదావరి జలాలతో సస్యశామలం అయ్యిందన్నారు. ఈ నెల 29న ఆలేరులో జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. పార్టీలో రామారం సర్పంచ్ బబ్బూరి సుధాకర్‌గౌడ్, బొమ్మలరామారం బీజేవైఎం మండల అధ్యక్షులు తూంకుంట గణేష్, గుండాల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సురేష్, కార్యదర్శి అల్వాల ప్రశాంత్, గంగాపురం గౌడ సంఘం అధ్యక్షుడు చంద్రగిరి కాశయ్యలతో పాటు పలువురు చేరారు. అనంతరం మున్సిపాలిటీలోని 9వ వార్డు పాతగుట్టలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో అల్డా చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం కన్వీనర్ గడ్డమీది రవీందర్ గౌడ్, కవి, రచయిత కోదారి శ్రీను, ఆయా మండలాల అధ్యక్షులు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువా కప్పుతున్న ప్రభుత్వ విప్ సునీత, భిక్షమయ్యగౌడ్

పేదల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం

మోత్కూరు: పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని.. మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్ కుమార్ అన్నారు. మోత్కూరు మండలం ముశిపట్ల, రాగిబావి, పనకబండ గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే సీఎం గా కేసీఆర్ మరిన్ని పథకాలు అమలు చేస్తారన్నారు. తన రెండు టర్మ్ ల ఎమ్మెల్యే పదవీ కాలంలో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆసరా లబ్దిదారులు, రైతులు, మహిళలు మెజార్టీగా బీఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రచ్చ కల్పన, జెడ్పీటీసీ గోరుపల్లి శారద, వైస్ ఎంపీపీ బుశిపాక లక్ష్మీ, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్లు టి.మేఘారెడ్డి, యాకూబ్ రెడ్డి, మహేందర్, సర్పంచ్‌లు రాంపాక నాగయ్య, బత్తిని తిరుమలేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, నాయకులు పానుగుల విష్ణుమూర్తి, పైళ్ల దయాకర్ రెడ్డి, మత్స్యగిరి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిశోర్ కుమార్

ఆరు గ్యారంటీ స్కీంలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

భువనగిరి రూరల్ : కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని బస్వాపురం, ముత్తిరెడ్డిగూడెం, గంగసాని పల్లి, వడాయిగూడెం, జమ్మపురం, కూనూరు గ్రామాల్లో నిర్వహించిన ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ని గెలిపించాలని కోరారు. మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. ప్రజలు మార్పు దిశగా అడుగులు వేస్తున్నారని రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. అనంతరం వివిధ పార్టీ ల నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాశం శివానంద, చిక్కుల వెంకటేశం, ఓరుగంటి ఆంజనేయులు గౌడ్, ఎడ్ల శ్రీను, సుక్క స్వామీ, జంగయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఖిలాపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

భువనగిరిటౌన్ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి ఖిలాపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం భువనగిరిలో వైఎస్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు కార్యక్ర మంలో వలిగొండ చెందిన పలువురు మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు కూర వెంకటేశం, పబ్బు ఉపేందర్, మల్లం శ్రీను, వెలిమినేటీ సత్యనారాయణ పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

అభివృద్ధి చూసి ఓటేయండి : ఎమ్మెల్యే పైళ్ల



దండం పెట్టి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ఓటేయండి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 9,10,11వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ముందు చూపుతోనే తెలంగాణలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమయిందన్నారు. పోచంపల్లి పట్టణంలోరూ. 50 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. మరో సారి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి మరో సారి అవకాశం ఇవ్వాలని కోరారు. అనంతరం జూలూరు గ్రామ భవన నిర్మాణకార్మిక సంఘం నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మీ శ్రీనివాస్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కందాల భూపాల్‌రెడ్డి, తడక రమేష్, పట్టణశాఖ అధ్యక్షుడు సీత వెంకటేష్, ప్రధాన మల్లేష్, కౌన్సిలర్లు కుడికాల అఖిల బలరాం, చక్రపాణి, రవీందర్, మధు, మల్లారెడ్డి, కుమార్, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

భువనగిరి రూరల్ : మండలంలోని కునూర్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు గురువారం యువజన విభాగం అధ్యక్షుడు ముల్లే నాగేంద్ర బాబు, సర్పంచ్ అంకర్ల మురళి కృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జనగాం పాండు, మండల ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాగౌడ్, అబ్బగాని వెంకట్, సర్పంచ్ మురళి కృష్ణ, గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్, ఉపసర్పంచ్ గుండ్ల శ్రీనివాస్, ముల్లె నాగేంద్ర బాబు, వడి కర్ణాకర్, పాలడుగు సురేష్, బుగ్గ కనక రాజు, బుగ్గ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

హైవేపై కొనసాగుతున్న రద్దీ



చౌటుప్పల్‌లో జాతీయ రహదారిపై బారులుదీరిన వాహనాలు

చౌటుప్పల్: హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై గురువారం సైతం వాహనాల రద్దీ నెలకొంది. దసరా పండుగ ముగియడంతో సొంతూళ్ల నుంచి హైదరాబాద్ జంట నగరాలకు ప్రజలు తిరుగు ప్రయాణమవుతుండడంతో ఈ రద్దీ ఏర్పడింది. హైవేపై హైదరాబాద్ మార్గంలో పెద్ద సంఖ్యలో వాహనాలు బారులుదీరాయి.

బీటీ రోడ్డు పనులు చేపట్టాలి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పిల్లాయిపల్లి నుంచి పెద్దగూడెం, జూలూరు వరకు బీటీ రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని గురువారం జూలూరులోని జమాళ్ల కూడలి వద్ద పెద్దగూడెం గ్రామస్తులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గత రెండేళ్ల క్రితం రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన ఇప్పటి వరకు పనులు పూర్తి కాలేదన్నారు. గుంతలమయంగా మారిన రోడ్డు మార్గంలో ప్రయాణం నరకప్రాయంగా మారిందన్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ మన్నె పద్మారెడ్డి వెంటనే స్థానిక ఎంపీపీని సంప్రదించి సమస్యలను వివరించారు. కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, పక్కురు నర్సిరెడ్డి, నవీన్‌రెడ్డి,ఎంకిషన్‌రెడ్డి,సి రాఘవ రెడ్డి, శ్రీశైలం యాదవ్, రామ్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిలో కేంద్ర బలగాల కవాతు

భువనగిరిక్రైం : అసెంబ్లీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు కేంద్ర బలగాలు గురువారం పట్టణ కేంద్రంలో కవాతు నిర్వహించారు. ఎన్నికలలో ఎవరి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు వేయాలని, ఎలాంటి ఇబ్బంది కలిగిన పోలీస్ వ్యవస్థ అండగా ఉంటుందని, కవాతులో ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఏసీపీ వెంకట్ రెడ్డి, సీఐ సుధీర్ కృష్ణ, ఆర్డీఓ, ఆర్వో అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.



కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

యాదగిరిగుట్ట రూరల్: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని డీసీసీబీ చైర్మన్, టిస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దకందుకూరు గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సబ్బండ వర్గాలకు బీఆర్ఎస్ ప్రభుత్వంతో లబ్ధి చేకూరిందని తెలిపారు. మరోసారి గొంగిడి సునీతను ఆశీర్వదించి, ఆలేరు గడ్డపై గులాబీ జెండాను ఎగరవేయాలన్నారు. అంతకుముందు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ, గుండ్లపల్లి వెంకటేష్, సీస నర్సింహులు, సీస రమేష్, గుండ్లపల్లి నర్సింహులు, సత్యనారాయణ, ముత్యాలు, పత్తి శేఖర్ పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న గొంగిడి మహేందర్ రెడ్డి

రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే



ఆలేరురూరల్ : ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య

ఆలేరురూరల్ : రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం ఆలేరు పట్టణంలో పలు వార్డుల్లో ఇంటింటికీ తిరుగుతూ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఆలేరులో కాంగ్రెస్ జండా ఎగరవేసేందుకు ప్రజలంతా స్వచ్ఛందంగా చేరుతున్నారన్నారు. కాంగ్రెస్‌కు ఆలేరులో పూర్వ వైభవం వచ్చిందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకునేందుకు ప్రజలు సిద్ధమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో జనగాం ఉపేందర్‌రెడ్డి, ఎజాజ్, వెంకటేశ్వర్లు, కూళ్ల నర్సింహులు, కలకుంట్ల లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

బొమ్మలరామారం : మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన యాదవ సంఘం నాయకులు గురువారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో చీర్ల కనకరాజు, దాసరి బుచ్చాలు, నర్సింహులు, రమేష్, ఆగులు, చంద్రయ్య ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీహరి నాయక్, కనకరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని టి. రేపాక గ్రామానికి చెందిన కురుమ సంఘం నాయకులు గురువారం కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మర్యాల వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, నాయకులు ఏనూతల భాస్కర్, గడ్డమీది కృష్ణ, జక్క దామోదర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాల్‌రెడ్డి ఓటమే ధ్యేయంగా పనిచేస్తాం

సంస్థాన్ నారాయణపురం: మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఓటమే ధ్యేయంగా తాము పని చేస్తామని బీజేపీ జిల్లా నాయకుడు సూరపల్లి శివాజీ అన్నారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నాటకం ఆడి బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాడని ఆరోపించారు. ఈ సమావేశంలో నాయకులు ఆత్కూరి గిరి, వంగరి రఘు, బచ్చనగోని దేవందర్, నర్సింహ, లక్ష్మీనారాయణ తదిరతలు పాల్గొన్నారు.

ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిన రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్ : సొంత ప్రయోజనం కోసం పార్టీలు మారడంతో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రజల్లో విశ్వసనీయతను కోల్పోయారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. మునుగోడులో బీజేపీ గెలుపు ఖాయమన్నారు. రాజగోపాల్‌రెడ్డి పార్టీ మారడంతో బీజేపీకి కలిగే నష్టం ఏమీలేదన్నారు. అధిష్టానం త్వరలోనే మునుగోడు అభ్యర్థిని ప్రకటిస్తుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల, మున్సిపల్ అధ్యక్షులు రిక్కల సుధాకర్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, బాతరాజు సత్యం, కాయితి రమేష్, పాలకూర్ల జంగయ్య, బత్తుల జంగయ్య, ఊడుగు యాదయ్య, సుదర్శన్‌రెడ్డి, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, ఏనుగు సుధాకర్‌రెడ్డి, మునగాల తిరుపతిరెడ్డి, నాతి మల్లేశం పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

భువనగిరి క్రైం: భువనగిరి బస్టాండ్‌లో గురువారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు పట్టణ ఇన్‌స్పెక్టర్ ఎస్. సుధీర్‌కృష్ణ తెలిపారు. సుమారు 50 సంవత్సరాలు వయస్సు గల వ్యక్తి బస్టాండ్‌లో మృతిచెంది ఉన్నట్లు ఆర్టీసీ అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు మృతదేహాన్ని పరిశీలించి జిల్లా ఆస్పత్రిలో భద్రపరిచినట్లు పేర్కొన్నారు. మృతుడు గత కొద్దిరోజులుగా బస్టాండ్ పరిసరాల్లో భిక్షాటన చేస్తున్నట్లు స్థానికులు చెప్పారని, అతడు అనారోగ్యంతో మృతిచెంది ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు పట్టణ పోలీసులను సంప్రదించాలని ఇన్‌స్పెక్టర్ సూచించారు.

మాణిక్‌రావ్ ఠాక్రే దిష్టిబొమ్మ దహనం

రామన్నపేట : రైతు బంధు పథకాన్ని ఆపాలని కాంగ్రెస్ నాయకులు ఈసీకి ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పట్ల కాంగ్రెస్ కక్ష్యపూరితంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధానకార్యదర్శి పోచబోయిన మల్లేశం, పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి, నాయకులు గొరిగె నర్సింహ, రేఖ యాదయ్య, సాల్వేరు అశోక్, ఎస్‌కే చాంద్, ఎండీ ఆమేర్, జాడ సంతోష్, పాడిచేటి కిషన్, అల్లయ్య, బాలగోని శివ, మీర్జా ఇనాయతుల్లాబేగ్, గర్దాసు విక్రం, రాజు, ప్రవీన్, కొండె నవీన్, కాలేరు నటరాజు, యాదయ్య, శంకరయ్య, మల్లేశం, నరేందర్, మల్లేశం, శ్రీశైలం, కుమార్, సైదులు, నరేష్, శ్రీకాంత్, ఆరీఫ్, వెంకటేష్ అనిల్, రాజు, రాకేష్, భాస్కర్, వినయ్, శాంతి పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

ఆలేరురూరల్ : ఈ నెల 29న ఆలేరు పట్టణంలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని మదర్ డైయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆలేరులో బహిరంగ సభ జరిగే సభాస్థలి, హెలిప్యాడ్ దిగే ప్రదేశాలను స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. కాంగ్రెస్ మోసపూరిత గ్యారంటీలను ప్రజలు ఎవ్వరూ నమ్మరన్నారు. ఆలేరులో బీఆర్ఎస్ జెండాను ఎగరవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ఇల్లెందుల మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, కొండల్ రెడ్డి, రమణారెడ్డి, బిజని మధు, వెంటేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఫర్నిచర్ ధ్వంసం చేసిన ఆకతాయిలు



ధ్వంసమైన బెంచీలు, కుర్చీలు

మోత్కూరు: మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆకతాయిలు ఫర్నిచర్, మూత్రశాలలు, మరుగుదొడ్లు ధ్వంసం చేస్తున్నారు. పాఠశాల మోత్కూరు పట్టణంలోని నివాస గృహాల మధ్యలో ఉండగా యువకులు, చిన్నారులు వచ్చి ఆడుకుంటుండటంతో గేట్‌కు తాళం వేయరు. దసరా సెలవులు, బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా మహిళలు పాఠశాలలోనే బతుకమ్మ ఆడారు. సెలవులు ముగిసి గురువారం పాఠశాల తెరుచుకోవడంతో తలుపులు, కిటికీలు, తరగతి గదుల్లో బెంచీలు, కుర్చీలు ధ్వంసమై ఉన్నాయి. కరెంట్ లైన్ పీకేశారు. పాఠశాలలో కొందరు యువకులు మద్యం తాగుతుండడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని పరిసర నివాసాల ప్రజలు ఆరోపిస్తున్నారు. పోలీసులు స్పందించి పాఠశాలకు రక్షణ కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్‌కు, పోలీసులకు పాఠశాల హెచ్‌ఎం గోపాల్‌రెడ్డి ఫిర్యాదు చేశారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి

భువనగిరి రూరల్: కాంగ్రెస్ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పార్టీ ఎవరికీ టికెట్ ఇచ్చిన కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగయ్య, మంగ ప్రవీణ్ సిరికొండ శివ కుమార్, బాలయ్య, మచ్చ నర్సింహా గౌడ్, శ్రీను, గణేష్, గద్దె నర్సింహా గౌడ్, మీనా రెడ్డి, రంగా మలేష్ గౌడ్, కార్తీక్, వెంకటేష్, ఆనంద్, నర్సింహ, సంపత్ పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరు(ఎం): ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి అన్నారు. గురువారం మండలంలోని రాఘవాపురం, కూరెల్ల గ్రామాల్లో ఫారం-12పై వృద్ధులకు, వికలాంగులకు అవగాహన కల్పించారు. అనంతరం పుల్లాయిగూడెం, కప్రాయపల్లి, టి. రేపాకలో ఫారం-6, ఫారం-8 దరఖాస్తులపై ఇంటింటికి వెళ్లి విచారణ నిర్వహించారు. ఆయన వెంట బీఎల్ఓలు ధనలక్ష్మి, మంగతాయి, బ్రహ్మచారి, లలిత, శ్రీను, విజయలక్ష్మి పాల్గొన్నారు.